## పాఠము-18

ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఈ విధముగా ప్రబోధించెను:

إِنَّكَ لَا تَهْدِي مَنْ أَحْبَبْتَ وَلَٰكِنَّ اللَّهَ يَهْدِي مَن يَشَاءُ ۚ وَهُوَ أَعْلَمُ بِالْمُهْتَدِينَ ﴿٥٦﴾

**"(ఓ ప్రవక్తా!) నీకు ఇష్టమైన వారికి మార్గదర్శకత్వమును ప్రసాదించలేవు. కాని అల్లాహ్ తనకు ఇష్టమైన వారందరికీ మార్గదర్శకత్వము ప్రసాదించ గలడు. ఆయనకు తన మార్గదర్శకత్వము స్వీకరించువారు ఎవరో తెలుసును." *(28:56)***

సయీద్ బిన్ ముసయ్యిబ్ (రహ్మతుల్లా అలై) తన తండ్రి ముసయ్యిబ్ (రజి అల్లాహు అన్హు) ద్వారా ఈ విధముగా ఉల్లేఖించెను: "అబూ తాలిబ్ చావు సమీపించినప్పుడు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) విచ్చేసిరి, అప్పుడు ఆయన వద్ద అబ్దుల్లా బిన్ అబీ ఉమయ్య మరియు అబూ జహల్ కూర్చుని ఉండిరి. అప్పుడు ప్రవక్త ఈ విధముగా సంబోధించెను: "నా ప్రియమైన బాబాయి! అల్లాహ్ తప్ప ఎవ్వరూ ఆరాధనకు అర్హులు కారని సాక్ష్య మివ్వండి. నేను మీ సాక్ష్యమును అల్లాహ్ వద్ద సమర్పించు కుంటాను. అప్పుడు వాళ్ళిద్దరు అబూ తాలిబ్‌తో, నీవు అబ్దుల్ ముత్తలిబ్ ధర్మాన్ని చేజార్చుతావా? అని ప్రశ్నించిరి. ప్రవక్త (సఅసం)తో ఆ ఇద్దరూ తమ మాటలను మరీ మరీ తిప్పి ప్రశ్నించుచుండిరి. చివరికి అబూ తాలిబ్, తమ అబ్దుల్ ముత్తలిబ్ ధర్మము పైనే ఉండుటకు నిశ్చయించుకొనెను. అల్లాహ్ తప్ప ఎవ్వరూ ఆరాధనకు అర్హులు కారని సాక్ష్యమిచ్చుటకు నిరాక రించెను. అప్పుడు ప్రవక్త (సఅసం) "నన్ను అల్లాహ్ వారించనంత వరకూ నేను మీ మోక్షము కొరకు అల్లాహ్‌కు మనవి చేస్తాను" అని పలికెను. అప్పుడు అల్లాహ్ ఈ వాక్యాలు అవతరింపజేసెను.

مَا كَانَ لِلنَّبِيِّ وَالَّذِينَ آمَنُوا أَن
يَسْتَغْفِرُوا لِلْمُشْرِكِينَ وَلَوْ كَانُوا أُولِي قُرْبَىٰ

**"బహుదైవారాధకుల మోక్షము కొరకు ప్రార్థించుట ప్రవక్తకూ, విశ్వాసులకూ తగని పని, వారు వారికి బంధువులైనప్పటికీ." *(10:113)***

అల్లాహ్ అబూతాలిబ్ గురించి ఖుర్‌ఆన్ (28:56)లో ఆ వాక్యము అవతరింపజేసెను.

## దీనిలో 12 పాఠములు కలవు

1. వాక్యముల (28:56) భావము తెలుపబడెను.
2. వాక్యముల (9:113) భావము తెలుపబడెను.
3. ప్రవక్త "అల్లాహ్ తప్ప ఎవ్వరూ ఆరాధనకు అర్హులు కారని సాక్ష్య మివ్వమని కోరుట."
4. ప్రవక్త అబూ తాలిబ్‌ని అల్లాహ్ తప్ప ఎవ్వరూ ఆరాధనకు అర్హులు కారని సాక్ష్యమివ్వమని కోరినప్పుడు వారు ఇద్దరు ఆయనను అడ్డు కున్నారు.
5. తన బాబాయి అల్లాహ్‌ను విశ్వసించాలని ప్రవక్త(స) శాయశక్తులా ప్రయత్నిం చారు.
6. ఎవరైతే అబ్దుల్ ముత్తలిబ్ విశ్వాసి అని అనుకుంటారో, వారికి అతను విశ్వాసి కాదని స్పష్టమవుతుంది.
7. అబూ తాలిబ్ మోక్షము కొరకు ప్రవక్త(స) వేడుకొన్నప్పుడు, వారించబడెను.
8. చెడ్డవారితో స్నేహము చేయుట వలన అపార నష్టము వాటిల్లును.
9. తమ తాతముత్తాతల సంప్రదాయములను, ఆధారములు లేకుండా పాటించుట నష్టదాయకము.
10. అబూ జహల్ చేసినటువంటి వక్ర కార్యములు చేయువారందరికీ గుణపాఠము.
11. జీవితపు చివరి ఘడియల్లోని ఆచరణలే మోక్ష భాగ్యము కలిగి ఉన్నవి.
12. మార్గభ్రష్టులు చూపిన నిరాధార తాతముత్తాతల సంప్రదాయాలను (10:113) నమ్ముట వలననే అబూ తాలిబ్ విశ్వాసి కాలేకపోయారని గ్రహించవలెను.